ఆంధ్రజ్యోతి
andhrajyothy.com

శుక్రవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.6 ; కనిష్ఠం 20.4
కామారెడ్డి
జిల్లా వార్తలు
5
శనివారం 7 సెప్టెంబరు 2024

డెయిరీ టెక్నాలజీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

కామారెడ్డి రూరల్, సెప్టెంబరు 6: కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాల బీటెక్.డిటీకి ఈ నెల 9వ తేదీన స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల డీన్ డా.శరత్‌చంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డెయిరీ కోర్సుల్లో ప్రవేశాలకు గాను వ్యవసాయ కుటుంబానికి చెందిన వారికి 9 ఖాళీలు, ఇతరులకు 10 ఖాళీలు ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఖాళీలకు ఇంటర్ ఎంపీసీ చదివిన విద్యార్థులు అర్హులని తెలిపారు. ప్రవేశాల నిర్వహణ హైదారాబాద్‌లోని పశు వైద్య విశ్వవిద్యాలయం ఆడిటోరియం నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇతర వివరాలకు డా.స్వర్ణలత 95335570957కు సంప్రదించాలన్నారు.

ప్రజల భద్రతకే..
సీసీ కెమెరాల ఏర్పాటు

● ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 6: ప్రజల భద్రత కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ సింధూశర్మ తెలిపారు. శనివారం కామారెడ్డి పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామారెడ్డి పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో ప్రజల యొక్క భద్రతకు, నేర నియంత్రణకు, నిందితులను గుర్తించుటకు సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధాన రహదారుల వెంట సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన వర్తక, వాణిజ్య, వ్యాపార సముదాయాలను అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నరసింహారెడ్డి, సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువులకు పొంచిఉన్న ముప్పు


దోమకొండలో కాముని చెరువుకు గండిపడిన దృశ్యం

కామారెడ్డి, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రధాన ప్రాజెక్టులతో పాటు చెరువులు, కుంటలు జలకళను సంతరించుకుంటున్నాయి. భారీ వర్షాలు, వరదలకు నష్టాలు సైతం వాటిల్లుతున్నాయి. ప్రభుత్వ ఆస్తులు సైతం ధ్వంసం అవుతున్నాయి. జిల్లాలోని దాదాపు చెరువులన్నీ నిండుకోవడం జలకళను సంతరించుకోవడమే కాకుండా అలుగులు దూకుతున్నాయి. సాధారణ వర్షం కంటే అత్యధిక వర్షపాతం నమోదు కావడం, భారీ వర్షాలు కురుస్తూనే ఉండడంతో చెరువుల్లోకి వరద ఉధృతి కొనసాగుతునే ఉంది. దీంతో జిల్లాలోని పలు చెరువులకు, కుంటలకు ముంపు పొంచి ఉంది. గత పదేళ్ల కిందట మిషన్ కాకతీయ పథకంతో చెరువుల మరమ్మతులు చేసినప్పటికీ పనుల్లో నాణ్యత లేని కారణంగా చెరువులకు గండ్లు పడుతున్నాయి. మరికొన్నిచోట్ల అలుగులు వరద తాకిడికి కొట్టుకుపోతున్నాయి. నీటి పారుదలశాఖ అధికారుల అప్రమత్తత లేకుంటే మరిన్ని చెరువులకు ముంపు తప్పదని స్థానిక ప్రజలు, రైతులు చెబుతున్నారు.

19 చెరువులకు గండ్లు

జిల్లాలోని నీటి పారుదలశాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి, ఎల్లారెడ్డి, నిజాంసాగర్, బాన్సువాడల డివిజన్‌ల పరిధిలో మొత్తం 1515 చెరువులు ఉన్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదల తాకిడికి చెరువుల్లోకి భారీగా వరద వచ్చి చేరుతోంది. జిల్లాలోని అన్ని చెరువులు వందశాతం నిండడమే కాకుండా అలుగులు దూకుతున్నాయి. భారీ వర్షాలకు జిల్లా వ్యాప్తంగా 19 చెరువులకు గండ్లు పడినట్లు తెలుస్తోంది. దోమకొండ మండలం కాముని చెరువు భారీగా బుంగపడి పెద్ద ఎత్తున నీరు బయటకు వెళ్లి పోయింది.

మరమ్మతులు చేస్తున్నాం

● శ్రీనివాస్, సీఈ, ఇరిగేషన్

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు వరదలకు పలు చెరువులకు చిన్నపాటి గండ్లు పడ్డాయి. వాటిని గుర్తించి తాత్కాలిక మరమ్మతులు చేస్తూ జాగ్రత్తలు తీసుకుంటున్నాం. 19 చెరువులకు గండ్లు పడగా అందులో 13 చెరువులకు మరమ్మతులు పూర్తి చేశాం. మరో ఆరు చెరువుల పనులు చేస్తున్నాం. భారీ వర్షాలతో జిల్లాలోని చెరువులన్నీ నిండడంతో జలకళను సంతరించుకున్నాయి. 1000కిపైగా చెరువులు అలుగులు దూకుతున్నాయి. చెరువుల్లోకి భారీగా వరద వస్తున్నందున జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

రామారెడ్డి మండలం రెడ్డిపేట గ్రామంలో దామరచెరువు కట్ట వరద తాకిడికి తెగిపోవడంతో చెరువంతా ఖాళీ అయింది. ఈ మండలంలోనే కాకుండా సదాశివనగర్, గాంధారి, తాడ్వాయి, బీర్కూర్ మండలాల్లోనూ చెరువులకు గండ్లు పడ్డాయి. పలు మండలాల్లో చెరువులు ప్రమాదకర పరిస్థితుల్లోకి వచ్చాయి.

బయటపడుతున్న మిషన్ కాకతీయ డొల్లతనం

గత రాష్ట్ర ప్రభుత్వం పదేళ్ల కిందట చెరువుల పునరుద్ధరణతో మిషన్ కాకతీయ పథకం ద్వారా మరమ్మతులు చేపట్టారు. వందల కోట్లు ఖర్చుచేసి ఈ పథకం ద్వారా జిల్లాలోని పలు చెరువుల్లో పనులు చేపట్టారు. ఈ ఏడాది కురుస్తున్న భారీ వర్షాలకు మిషన్ కాకతీయ పనుల డొల్లతనం బయటపడుతోంది. పనులు చేసే సమయంలో సంబంధిత కాంట్రాక్టర్‌లు నాణ్యతతో చేపట్టకపోవడంతో భారీ వర్షాలు వరదలకు చెరువుల కట్టలు, అలుగులు కొట్టుకుపోవడమే కాకుండా గండ్లు పడుతున్నాయి. గత రెండేళ్ల కిందట బాన్సువాడ పట్టణ కేంద్రంలో మినీ ట్యాంక్‌బండ్ పేరిట చేపట్టిన చెరువు కట్ట భారీ వర్షాలకు కుంగిపోయింది. ఈ ఏడాది జిల్లాలో భారీ వర్షాలకు చెరువులకు గండ్లుపడడం, మిషన్ కాకతీయ పనుల తీరు బయటపడుతున్నాయి.

జలకళను సంతరించుకున్న చెరువులు

జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులు జలకళను సంతరింకున్నాయి. చెరువుల్లోకి భారీగా వరద వచ్చి చేరుతుండడంతో నీటితో కళకళాడుతున్నాయి. జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి, నిజాంసాగర్ నీటి పారుదలశాఖ డివిజన్‌ల పరిధిలో మొత్తం 1515 చెరువులు ఉన్నాయి. ఇందులో 1000కిపైగా చెరువులు ఇప్పటికే పూర్తిగా నిండి అలుగు దూకుతున్నాయి. 500 చెరువులు వంద శాతం నిండాయి. ఈ చెరువుల ఆయకట్టు కింద లక్షల ఎకరాలల్లోనే పంటలు సాగవుతున్నాయి. వానాకాలం పంటల సాగుకే కాకుండా యాసంగి పంటలకు సైతం సాగునీరు అందే అవకాశం ఉంటుందని రైతులు భరోసా వ్యక్తం చేస్తున్నారు. కానీ భారీ వరదలకు చెరువులకు గండ్లు పడడంతో ఆయకట్టు పంటలు నీట మునుగుతున్నాయని మరోవైపు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముప్పు పొంచి ఉన్న చెరువులను గుర్తించి మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

- జిల్లాలో భారీ వర్షాలతో పలు చెరువులకు గండ్లు
- మరికొన్ని చెరువుల కట్టలు కుంగిపోతున్నాయి
- జిల్లా వ్యాప్తంగా 19 చెరువు కట్టలకు బుంగలు
- అప్రమత్తంగా లేకుంటే భారీ నష్టం తప్పదు
- తాత్కాలిక మరమ్మతులకే పరిమితమవుతున్న సంబంధిత శాఖ
- జిల్లాలో వంద శాతం నిండిన వెయ్యి చెరువులు
- 845ల చెరువులకు పైగా అలుగులు దూకుతున్నాయి


రెడ్డిపేటలో దామర చెరువు కట్ట తెగిన దృశ్యం

నిజాంసాగర్ ఐదు గేట్ల ద్వారా నీటి విడుదల

నిజాంసాగర్, సెప్టెంబరు 6: నిజాంసాగర్ ప్రాజెక్టులోని వరద నీరు 23,698 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతునే ఉంది. ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యాన్ని నిల్వ చేస్తూ ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటిని వీయర్ నెంబర్ నాలుగులోని ఐదు గేట్లను ఎత్తి ఒక్కొక్క గేటు ద్వారా వెయ్యి క్యూసెక్కుల చొప్పున ఐదు వేల క్యూసెక్కులను శుక్రవారం మంజీరా నదిలోనికి వదులుతున్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి సామర్థ్యం 1405 అడుగులకు గాను 1404.66 నిల్వ చేస్తూ ప్రాజెక్టు వరద గేట్ల ద్వారా ఐదు వేల క్యూసెక్కుల నీటిని నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో 17.802 టీఎంసీలకు గాను 16.935 టీఎంసీల నీటి నిల్వలు ఉంచారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు ఉధృతంగా వస్తే నిజాంసాగర్ ప్రాజెక్టు మరికొన్ని గేట్లను ఎత్తే అవకాశం ఉంటుందని అధికారులు వెల్లడించారు.


నిజాంసాగర్ గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

కట్టపైకి అనుమతించని పోలీసులు

నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిని చూసేందుకు వచ్చిన పర్యాటకులకు పోలీసులు అనుమతించడం లేదు. ప్రతీ సంవత్సరం నిజాంసాగర్ ప్రాజెక్టు వరద గేట్లను ఎత్తే సమయంలో అధికారులు పర్యాటకులను అను మతించేవారు. జిల్లా నలుమూలల నుంచి పర్యాటకులు తండోపతండాలుగా వచ్చి నిజాంసాగర్ ప్రాజెక్టులో నిల్వ ఉన్న నిండు జలాలను

ఐదు వేల క్యూసెక్కుల వరద

తిలకిస్తూ కేరింతలు వేసేవారు. వరద గేట్ల నుంచి మంజీరా నదిలోనికి వెళ్లే వరద నీటిని చూస్తూ సెల్ఫీలు దిగుతూ ఆనందంలో మునిగిపోయే వారు. ఈ ఏడాది కొత్తగా పోలీసులు నిజాంసాగర్ ప్రాజెక్టుపైకి పర్యాటకులను డివిజనల్ పోలీసులు కానిస్టేబుళ్లను ప్రధాన గేట్ల వద్ద కాపాలాగా ఉంచారు. దీంతో వారు పర్యాటకులకు ప్రాజెక్టుపైకి అనుమతించడం లేదు. కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ జిల్లాలైన కామారెడ్డి, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, హైదరాబాద్‌ల నుంచి అధిక సంఖ్యలో పర్యాటకులు వచ్చి గార్డెన్‌లో సేద తీరేవారు. పోలీసుల అత్యుత్సాహంతో పర్యాటకులు నిరాశకు లోనవుతున్నారు. ప్రాజెక్టు కట్ట గార్డెన్లు పర్యాటకులు లేక బోసిపోయాయి. తెలంగాణ ప్రభుత్వం హయాంలో నీటి పారుదల శాఖ పోలీసులు ఇలాంటి నిషేదాజ్ఞలు విధించలేదన్నారు. స్థానిక పోలీసులనే కాకుండా ఇతర స్టేషన్‌లో నుంచి పోలీసులను రప్పించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పర్యాటకులకు నిజాంసాగర్ ప్రాజెక్టుపైన అనుమతి ఇవ్వాలని పర్యాటకులు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌ను కోరుతున్నారు.


నిజాంసాగర్ కట్టపైన పోలీసుల మకాం



కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 9: కామారెడ్డి జిల్లాలో శనివారం వినాయక చవితి పండుగను జిల్లా ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి భక్తి శ్రద్ధలతో వినాయక విగ్రహాన్ని ఇళ్లలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వినాయక చవితి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మార్కెట్‌లు కిటకిటలాడాయి. వినాయక విగ్రహాలను, తుమ్మి ఆకు, ఒనగాయ, పత్రహరితంతో పాటు పూజ సామగ్రిని కొనుగోలు చేశారు. వినాయకునికి ఇష్టమైనటువంటి పండ్లను, ఆకులను కొనుగోలు చేశారు. పాయాసం చేసి వినాయకుడికి నైవేద్యం పెట్టిన అనంతరం పాయాసాన్ని భక్తులు సేవిస్తారు. జిల్లా కేంద్రంతో పాటు ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద, జుక్కల్, మద్నూర్, భిక్కనూరు, దోమకొండ, మాచారెడ్డి, సదాశివనగర్, గాంధారి మండలాలతో పాటు ఆయా మండలాల్లో, గ్రామాల్లో వినాయక ప్రతిమలను పెట్టేందుకు మండపాలను రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరణలు చేశారు. జిల్లా వ్యాప్తంగా వినాయక మండపాలు సిద్ధమయ్యాయి. వినాయక మండపాలకు గణనాథులను ఊరేగింపుగా తీసుకువచ్చి శనివారం సాయంత్రం వరకు మండపాల్లో ప్రతిష్ఠిస్తారు. అనంతరం భజన కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తులు నవరాత్రులు, వినాయకుడికి మండపాల్లో ప్రత్యేక పూజలు చేసి చివరి రోజు స్థానికంగా ఉన్న చెరువుల్లో నిమజ్జనం చేయనున్నారు.

- నేడు వినాయకచవితి
- కిటకిట లాడుతున్న మార్కెట్‌లు
- మట్టి వినాయక విగ్రహాలకు భలే క్రేజ్
- స్వచ్ఛంధ సంస్థలు, సంఘాల ఆధ్వర్యంలో మట్టి గణపతుల వితరణ
- ఈ ఏడాది పెద్దమొత్తంలో భారీ విగ్రహాల ఏర్పాటు

భారీ విగ్రహాల ఏర్పాటు

ఈ ఏడాది భారీ విగ్రహాల ఏర్పాటుకు మండపాల నిర్వాహకులు ప్లాన్ చేసుకున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అన్ని మండలాల్లో ఎప్పుడూ లేనంతగా వార్డుల్లో విగ్రహాల ఏర్పాటుతో పాటు అతి భారీ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. అయితే గల్లిగల్లిలో పదుల సంఖ్యలో వినాయకుల విగ్రహాలను ఏర్పాటు చేశారు. నేడు తోడు గణపతులను బ్యాండ్ మేళాలతో తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. భారీ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్న సమయంలో విద్యుత్ వైర్లు తగిలి ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉన్నందున నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. విగ్రహం ఏర్పాటు చేసే సమయంలో చిన్నపిల్లలు ఆ పరిసరాల్లో ఉండకుండా చూసుకోవాలని పేర్కొంటున్నారు.





టీపీసీసీ అధ్యక్షుడిగా మహేష్‌కుమార్‌గౌడ్

నిజామాబాద్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): టీపీసీసీ అధ్యక్షుడిగా ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను నియమించినట్లు శుక్రవారం ఏఐసీసీ ప్రకటించింది. వర్కింగ్ ప్రసిడెంట్‌గా ప్రస్తుతం పని చేస్తున్న ఆయనకే అధిష్ఠానం అవకాశం ఇచ్చింది. పార్టీకి విధేయుడిగా ఉండటంతో పాటు నాలుగు దశాబ్దాలకు పైగా వివిధ హోదాలో పార్టీలో పని చేస్తున్న ఆయనకే ఈ అవకాశాన్ని కల్పించింది. రాష్ట్ర స్థాయిలో సామాజిక వర్గాల ఆధారంగా పలువురు పేర్లను పరిశీలించిన బీసీ నేత వైపే కాంగ్రెస్ నేతలు మొగ్గు చూపారు. రాష్ట్ర సీఎం, సీనియర్ నేతల అభిప్రాయాల మేరకు ఆయనను నియమించారు. కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి విభాగమైన ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా పని చేసిన మహేష్‌కుమార్ గౌడ్ పార్టీలోని వివిధ హోదాల్లో పని చేశారు. ఒక దఫా ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. గడిచిన కొన్నేళ్లుగా పీసీసీలో క్రియాశీలకంగా పని చేస్తున్న ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడిగా అవకాశం ఇవ్వడం పట్ల జిల్లా నేతలతో పాటు ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



సిరికొండ ఇన్‌చార్జీ ఎఫ్ఆర్‌వోగా రవీందర్

సిరికొండ సెప్టెంబరు 6 : సిరికొండ ఫారెస్టు రేంజ్ అధికారిగా రవీందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మొన్నటి వరకు సిరికొండ రేంజ్ అధికారిగా పనిచేసిన ఎం.వీ నాయక్ అడవిని కాపాడడంలో విఫలమయ్యారని, అనేక అవినీతి ఆరోపణలు రావడంతో అటవీ శాఖ ముఖ్యసంరక్షణ అధికారి రాకేష్‌మోహన్ ఈ నెల 3న సస్పెండ్ చేశారు. ప్రస్తుతం కమ్మర్‌పల్లి రేంజ్ అధికారిగా పనిచేస్తున్న రవీందర్‌ను సిరికొండకు ఇన్‌చార్జీగా నియామిస్తూ అటవీ సంరక్షణ అధికారి ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. రవీందర్ మాట్లాడుతూ అడవీని సంరక్షిస్తానని, చెట్లు నరకకుండా తన శాయశక్తుల పనిచేస్తానని చెప్పారు. ఎవరైతే తమ హెచ్చరికలను ఖాతరు చేయకుండా నరికివేతకు పాల్పడుతారో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మండల ప్రజలు అడవిని కాపాడుకోవడానికి ముందుకు రావాలని రవీందర్ విజ్ఞప్తి చేశారు. అనంతరం సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. సమావేశంలో డిప్యూటీ రేంజ్ అధికారి గంగారాం, సెక్షన్ అధికారులు సాయికిర్యాన్, కృష్ణా, బీట్‌అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి : డీఈవో



అమ్రాద్ పాఠశాలలో మట్టిగణపతులను పంపిణీ చేస్తున్న జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్

మాక్లూర్, సెప్టెంబరు 6: పర్యావరణం కాపాడుకోవడం కోసం మట్టి గణపతులను తయారు చేసి ఉపాధ్యాయులు, విద్యార్థులకు జిల్లా విద్యాధికారి దుర్గాప్రసాద్ అభినందించారు. శుక్రవారం అమ్రాద్ ఉన్నత పాఠశాలలో మట్టి గణనాథులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్రాద్ పాఠశాలలో 250 మట్టి వినాయకులను తయారు చేసి ఉపాధ్యాయులు సురేష్, వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్‌లతో పాటు పది విద్యార్థులు పాల్గొనడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు సర్టిఫికెట్‌లతో పాటు మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

ఆర్మూర్‌టౌన్, సెప్టెంబరు 6: పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రమేష్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమానికి డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో హాజరై నీటి నిల్వ ఉన్న ప్రాంతాలను పరిశీలించి ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో యుపీహెచ్‌సీ సిబ్బంది కలిగోట్ సాయి, బట్టు ఆనంద్, శాంత, ఎఎన్‌ఎం, ఆశవర్కర్‌లు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల వివరాలు ప్రభుత్వానికి నివేదిస్తాం

● జిల్లా వ్యవసాయాధికారి వాజిద్ హుస్సేన్



పంటను పరిశీలిస్తున్న వాజిద్ హుస్సేన్

సిరికొండ సెప్టెంబరు 6 : నిజామాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన బారీ వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలను ప్రభుత్వానికి పంపిస్తామని జిల్లా వ్యవసాయ అదికారి వాజిద్ హుస్సేన్ చెప్పారు. మండలంలోని ఈ నెలలో కురిసిన బారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను సిరికొండ , మైలారం, గడ్కోల్ గ్రామాల్లో వాజిద్ హుస్సేన్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిరికొండ మండలంలోనే కాకుండ జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. మండల వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామాలు తిరుగుతూ రైతు వారిగా పంటల వివరాలను సేకరిస్తున్నారని డీఏవో చెప్పారు. అన్ని మండలాల నుంచి పంటల నష్ట వివరాలు రాగానే ప్రభుత్వానికి నివేదకను పంపిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ చెప్పారు. డీఏవో వెంట నిజామాబాద్ రూరల్ ఏడిఏ ప్రదీప్‌కుమార్, హొన్నాజిపేట్ పీఏసీఎస్ ఉపాధ్యక్షులు మామిడి రాములు, మండల వ్యవసాయ అధికారి నర్సయ్య, ఏఈవోలు శివాణి, నిఖిల్ , రైతులు ఉన్నారు.

మండపాలకు తరలుతున్న గణనాథులు

బోధన్‌రూరల్, సెప్టెంబర్ 6 : వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయకులను ఆయా మండపాల నిర్వాహకులు ప్రతిష్టించడం కోసం శుక్రవారం సాయంత్రం గణనాథులను అధికంగా తీసుకెళ్లారు. శనివారం వినాయక పండుగను పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం వరకు మండపాల నిర్వాహకులు తాము సెలెక్ట్ చేసుకున్న వినాయకులను ట్రాక్టర్‌లు, ఆటోలలో ూపట్టణంలోని వార్డులు, గ్రామాలల్లోకి తీసుకెళ్లారు. 11 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకులను సంప్రదాయబద్దంగా నిమజ్జనం చేస్తారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వినాయక మండపాల నిర్వాహకులు అధిక సంఖ్యలో గణనాథులను డప్పుచప్పుళ్ల వాయిద్యాల మధ్య జై గణేష్ మహరాజ్ కీ అంటూ నినాదాలతో తీసుకెళ్లారు.

వసతిగృహాలకు రూ.లక్ష విలువ గల వస్తువుల వితరణ

అర్మూర్‌రూరల్, సెప్టెంబరు 6: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుపేద బలహీనవర్గాల ఆవాస వసతి గృహాలకు సుమారు రూ.లక్ష విలువ చేసే రూ.2 వేల దుస్తులను సేవ భారతి అనుబంధ సంస్థ సచికేత అవాస కమిటీకి ఆర్మూర్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త ముక్క ధనుంజయ్‌గుప్తా అందజేశారు. పేదల జీవన ప్రమాణాలు పెంచడమే సేవ భారతి లక్ష్యామని, సేవ భారతి అనుబంధ సంస్థ సచికేత అవాస కమిటీ ప్రధానకార్యదర్శి పుప్పాల రాజేంద్ర అన్నారు. రాష్ట్రంలో 3500కార్యకలాపాలతో దార్మిక, సామాజాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంజయ్‌గుప్తా, విశ్వహిందు పరిషత్ హిందూర్ జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్ పాల్గొన్నారు.

రామడుగు ప్రాజెక్టు ఎడమ కాలువ కోసం శ్రమదానం

జక్రాన్‌పల్లి, సెప్టెంబరు 6 : మండలంలోని మనోహరాబాద్ గ్రామంలో రామడుగు ప్రాజెక్టు ద్వారా ఎర్రకుంట చెరువును నింపడానికి ఎడమ కాలువకు గ్రామస్థులు పిచ్చిమొక్కలను తొలగించి శ్రమదానం చేవారు. ఈ ఎడమ కాలువ తెగిపోయి శిథిలావస్థకు చేరినందున ప్రభుత్వం నిధులు మంజూరు ఎడమ కాలువ మరమ్మత్తు పనులను చేయించాలని మనోహరాబాద్ గ్రామ రైతులు ప్రభుత్వానికి విన్నవించారు. కార్యక్రమంలో రైతులు రొడ్డ రవి, రొడ్డ సాయన్న, రమేష్, రాజు, గంగారెడ్డి, శ్రీనివాస్, నర్సారెడ్డి, కుంట రవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీకళాశాలకు నిధులు కేటాయించాలి

కామారెడ్డిటౌన్,సెప్టెంబరు6: ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రహరికి నిధులు కేటాయించాలని విద్యార్థిసంఘనాయకులు శుక్రవారం ప్రభుత్వ సలహదారుడు షబ్బీర్‌అలీకి వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రహరి గోడ భారీ వర్షాలకారణంగా కూలిందని తగిన నిధులు కేటాయించాలని కోరారు. గోడ నిర్మాణం చేయలేకపోతే అసాంఘీక కార్యకలపాలకు అడ్డగా మారుతుందని తెలిపారు. ప్రభుత్వ కళాశాల కబ్జాలకు గురైన సమయంలో విద్యార్థిసంఘాల పోరాటం ఎనలేనదని షబ్బీర్‌అలీ వారిని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్‌కుమార్,బీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆజాద్, బీవీఎం రాష్ట్రకార్యదర్శి విఠల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో మట్టి వినాయక విగ్రహాల తయారీ



బీర్కూర్‌లో మట్టి వినాయక విగ్రహాలు తయారు చేసిన విద్యార్థులు

బీర్కూర్, సెప్టెంబరు 6: మండల కేంద్రంలోని గడి కింది మండల పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మట్టి వినాయక విగ్రహాలను తయారు చేశారు. మట్టితో గణపతి విగ్రహాలను తయారు చేసి సహజ రంగుల్ని అద్దారు. విద్యార్థులు తయారు చేసిన గణపతి విగ్రహాలను వినాయక చవితి రోజున పూజలు జరుపుతామని ఉపాధ్యాయులు తెలిపారు. అనంతరం ప్రతిమలను నిమజ్జనం చేస్తామన్నారు. విద్యార్థుల ప్రతిభ వెలికి తీయడానికి మట్టి వినాయక విగ్రమాల తయారీకి ప్రోత్సహించినట్లు వారు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫణిశ్రీ, ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్, నర్మద, రాజు, రజిత, విద్యార్థులు ఉన్నారు.

మట్టి వినాయక ప్రతిమల తయారు చేసిన విద్యార్థులు

బాన్సువాడటౌన్ , సెప్టెంబరు6 : వినాయక చవితి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని పలు ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల్లో ూవిద్యార్థులు , ఉపాధ్యాయులు మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. రిషుల్స్ పాఠశాలలో విద్యార్థులు , ఉపాధ్యాయులు కలిసి మట్టి వినాయక ప్రతిమలను తయారుచేసి వాటిని అలంకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తక్కెడపల్లి నర్సింగ్‌రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరు ూమట్టి గణపృతులనే పూజించాలని ూసూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు తదితరులున్నారు.

నసురుల్లాబాద్: ప్రతీఒక్కరు మట్టి గణపతులను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని అధికారులు, విద్యా ర్థులు అన్నారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని ప్రాథ మిక పాఠశాలలో విద్యార్థులు మట్టి గణపతులను తయారు చేశారు. అదే విధంగా మండల కేంద్రంలోని సమీకృత భవన ఆలయ ఆవరణలో అధి కారులు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికా రులు మాట్లాడుతూ పర్యావరణానికి నష్టం జరుగకుండా రాష్ట్రప్రభుత్వం కాలుష్య నియంత్రణ మండలి ద్వారా మట్టి వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. పంపిణీ చేసిన వారిలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఆర్.ఐ అంజు, ఇంచార్జి ఎంపీడీవో సూర్యకాంత్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిటౌన్: బీజేపీ పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త గ్రామంలోని, పట్టణాలలోని ఇంటింటికి వెళ్లి సభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టాలని ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి అన్నారు. శుక్రవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ మహిళ, ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ,యువ మోర్చాలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు బీజేపీ వైపు ఉన్నారని ప్రతి ఇంటింటికి వెళ్లి సభ్యత్వం చేయాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు వివరించి సభ్యత్వం తీసుకునేలా చూడాలని తెలిపారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

● డీపీవో శ్రీనివాస్ రావు



మండలంలోని పెద్దమల్లారెడ్డిలో డీపీవో డ్రైడే కార్యక్రమం

భిక్కనూరు, సెప్టెంబరు 6: ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డీపీవో శ్రీనివాస్‌రావు సూచించారు. శుక్రవారం మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో డీపీవో పాల్గొని ఇంటింటా సిబ్బందితో వెళ్లి కుండీలు, ప్లాస్టిక్ కవర్లు, ఇతర వస్తువులలో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ ప్రతిఒక్కరు సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని, ఇంటి పరిసరాలలో చెత్త, పిచ్చి మొక్కలు , నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. నీరు నిల్వ ఉంటే దోమలు ప్రబలే అవకాశం ఉందన్నారు. అనంతరం ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీవో శ్రీనివాస్, ఇంచార్జి ఎంపీడీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, ఈవోలక్ష్మీ, హెచ్ఈవో వెంకటరమణ, వైద్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

సబ్‌కలెక్టర్‌ను కలిసిన లయన్స్ ప్రతినిధులు


సబ్‌కలెక్టర్‌ను కలిసిన లయన్స్ ప్రతినిధులు

బోధన్‌రూరల్, సెప్టెంబర్ 6: బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతోను శుక్రవారం లయన్స్ ప్రతినిధులు బసవేశ్వర్ రావు, విజయసాయి చక్రవర్తి, రామకృష్ణ, నాగేశ్వర్ రావు, వై.శ్రీనివాస్ రావు, ప్రముఖ వ్యాపారవేత్త మాశెట్టి నర్సయ్య సెటు, ఎక్కెల్లి రామకృష్ణ, రాధలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్‌కలెక్టర్ హయాంలో ఎమ్మెల్యే సహకారంతో పట్టణం మరింత అభివృద్ధి చెందాలన్నారు.

ఇసుక టిప్పర్ పట్టివేత

కోటగిరి, సెప్టెంబర్ 6 : పొతంగల్ మండల కేంద్రం మంజీర నది నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్‌ఐ సందీప్ తెలిపారు. గురువారం తెల్లవారుజామున పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమతి లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న టిప్పర్‌ను పట్టుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

నవీపేట, సెప్టెంబర్ 6: మండలంలోని నాళేశ్వర్‌కు చెందిన కొండూరు సాయిరాం(26)అనే యువకుడు చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడని ఎస్‌ఐ వినయ్ తెలిపారు. సాయిరాం గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడన్నారు. ఆర్థిక ఇబ్బందులు తాళలేక గత నెల 30న గుర్తుతెలియని పురుగుల మందును సేవించగా వెంటనే అతనిని 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. చికిత్స పొందుతూ సాయిరాం శుక్రవారం మృతిచెందాడని, మృతుడి సోదరుడు మహిపాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

బదిలీపై వెళ్లిన ఏవో నగేష్‌రెడ్డికి సన్మానం


నగేష్‌రెడ్డిని సన్మానిస్తున్న రుద్రూరు నాయకులు, రైతులు

రుద్రూరు, సెప్టెంబరు 6: వర్ని ఉమ్మడి మండల రైతులకు ఏడు సంవత్సరాలుగా అందుబాటులో ఉండి నిస్వార్థంగా నిష్పక్షపాతంగా సేవలు అందించి ఆదిలాబాద్ జిల్లాకు వెళ్లిన వ్యవసాయ అధికారి నగేష్‌రెడ్డిని శుక్రవారం రుద్రూరులో మండల నాయకులు, రైతులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నరోజి గంగారాం, మాజీ ఎంపీపీ అక్కపల్లి నాగేందర్, మాజీ సొసైటీ అధ్యక్షులు పత్తి రాము, మండల నాయకులు పత్తి లక్ష్మణ్, రైతు సమన్వయ సమితి మాజీ మండల కన్వీనర్ పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల వితరణ

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 6 : మండలంలోని చౌట్‌పల్లి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులను 2000-01 విద్యా సంవత్సరం పదోతరగతి పూర్వవిద్యార్థులు వితరణ చేశారు గ్రామానికి చెందిన కొమ్ముల హరీష్(ఆస్ట్రేలియా), బి.మహేష్ (సీఐ), రవీందర్‌రెడ్డి, రాజు, రెడ్డీస్ యూత్ సభ్యులు సుమారు రూ.40వేల విలువ గల క్రీడా దుస్తులను వితరణ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఎస్.ఆంధ్రయ్య, పీడీ గేష్, వీడీసీసభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు అధ్యక్షురాలు నూకల పద్మ, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు బంతిలాల్, రమేష్, వర్ష, అంజయ్య పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సహాయం

వేల్పూర్, సెప్టెంబరు 6: వేల్పూర్ మండల కేంద్రంలో హెల్పింగ్ హ్యాండ్స్ సేవాసంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పేదకుటుంబానికి చెందిన ఎరుకల ఎల్లయ్యకు సేవా సంస్థ ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు వెన్న మురళీ మాట్లాడుతూ బాధితుడు ఎరుకల ఎల్లయ్య గత కొద్ది సం వత్సరాల క్రితం పొట్టకూటి కోసం గల్ఫ్‌దేశాలకు వెళ్ళి పని చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారికింద పడిపోయాడు. దీంతో ఎల్లయ్య వెన్నుపూసకు బలయమైన గాయమైంది. అప్పటి నుంచి చికిత్స కోసం ఎక్కువ మొత్తంలో ఖర్చుచేశారు. ఇంక మెరుగైన చికిత్స ఖర్చుల కోసం డబ్బుల లేకపోవడంతో దాతల కోసం ఎదురు చూస్తున్నారు. విషయం తెలుసుకున్న హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ వారు ఎరుకల ఎల్లయ్యకు రూ.5వేల ఆర్థిక సహాయం అంద జేసి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ అధ్యక్షుడు వెన్న మురళీ, ఉపాధ్యక్షుడు బాలసాయిలు, కార్యదర్శి మోహన్, ట్రెజరర్ బాల్‌రాజ్, సభ్యులు రజనీకాంత్, గంగప్రవీన్, సందీప్, జైపాల్, శ్రావణ్ సభ్యులు పాల్గొన్నారు.

బాధితుడికి సాయం

భీమగల్‌రూరల్, సెప్టెంబరు 6: భీమ్‌గల్ మండలం బాబాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోల్ల సురేష్ కొడుకు బాలు ఎనిమిదేళ్లుగా షుగర్, కాలేయ, గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న విశ్వహిందు పరిషత్ భీమ్‌గల్ శాఖ సభ్యులు శుక్రవారం రూ.20వేల 100 వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రజనీకాంత్, లక్ష్మణ్, దుర్గప్రసాద్, ప్రమోద్, మనోజ్, నీలం సాదు, తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ క్రిమిలేయర్ విధానాన్ని అమలు చేయాలి'

ముప్కాల్, సెప్టెంబరు 6 : ఎస్సీ రిజర్వేషన్‌లో క్రిమీలేయర్ విధానం అమలు చేయడం ద్వారానే దళిత కులాలకు సమన్యాయం జరుగుతుందని దళిత వికాస్ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కిన్నెర సిద్ధార్థ అన్నారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం బాల్కొండ, ముప్కాల్ మండల కేంద్రాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్‌లు రూ.6 లక్షల ఆదాయం, ఓసీలలో రూ.3 లక్షల ఆదాయం మించితే క్రిమిలేయర్ విధానం అమలు చేయగా, ఎస్సీ రిజర్వేషన్‌లో మాత్రం అలాంటి విధానం లేకపోవడం ఎస్సీలలోని పేదవాళ్ల రిజర్వేషన్‌లు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు చిట్ల గంగాధర్, సాయికుమార్, రమేష్, కార్తిక్, శ్రీకాంత్, రాజన్న పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

నవీపేట, సెప్టెంబర్ 6: మండలంలోని వివిధ గ్రామాలలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల నియామకం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. మండలంలోని మోకన్‌పల్లి బీసీ(సీ), దర్యాపూర్ ఎస్సీ, కోస్లీ ఎస్సీ, నందిగామ ఈడబ్ల్యూఎస్(ఓసీ), ధర్మారం బీసీ-డీ(డబ్ల్యూ), రాంపూర్ బీసీ-ఈ(డబ్ల్యూ), పత్తేనగర్ బీసీ-ఎ, మోకన్‌పల్లి ఓసీ వారికి రిజర్వేషన్ చేయడం జరిగిందని సంబంధిత గ్రామాలకు చెందిన వారు ఈ నెల 9నుండి 20వ తేదీ వరకు నిజామాబాద్ ఆర్డీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు కోరారు.

సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి భూమిపూజ

మోర్తాడ్, సెప్టెంబరు 6: మండలంలోని దొన్కల్ ప్రభుత్వ పాఠశాలలో సైన్స్‌ల్యాబ్ నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ సైన్స్‌ల్యాబ్ నిర్మాణానికి రూ.13.50లక్షల మంజూరు చేయించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, సురేష్ పాల్గొన్నారు.

మట్టి వినాయకులను పూజించాలి

● బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి


అంబేద్కర్ చౌరస్తాలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్, సెప్టెంబర్ 6 : పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతిఒక్కరూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి ప్రత్యేకపూజలు నిర్వహించాలని బోధన్ మున్సిపల్‌చైర్‌పర్సన్ తూము పద్మాశరత్ రెడ్డి అన్నారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి పూజించడం వల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లదన్నారు. ప్రతిఒక్కరూ మండపాలు, ఇళ్లల్లో మట్టి వినాయకుడిని ప్రతిష్ఠించి నిమజ్జనం చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంకు సంధ్య దాము, తహసీల్దార్ విఠల్, లయన్స్ మాజీ డిస్ట్రిక్ గవర్నర్ వేమూరి లక్ష్మీలతో పాస్ట్‌డిస్ట్రిక్ గవర్నర్ బసవేశ్వర్ రావు, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ పాల్గొన్నారు.

నవీపేట : నేటి నుంచి 11 రోజుల పాటు జరిగే గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ సతీష్‌కుమార్ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్‌ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన గణేష్ ఉత్సవ సమితి సమన్వయ సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్‌ఐ వినయ్, ఎంపీవో రామకృష్ణ, ఆర్‌ఐ నరేష్, ట్రాన్స్‌కో ఏఈ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.

రెంజల్ : మండల కేంద్రంలోని సరస్వతినగర్‌లో గౌరీసుత గణేష్ మండలి ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్‌ఐ సాయన్న చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ గౌరీసుత గణేష్ మండలి ఆధ్వర్యంలో ఉచిత మట్టి గణపతులను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

డిచ్‌పల్లి : మండలంలోని ధర్మారం గ్రామంలో బీఆర్‌ఎస్ మహిళా విభా గం నాయకురాలు గీత ఉచితంగా మట్టి గణ పతులు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షనకు ప్రతిఒక్కరూ తోడ్పాడాలని ఆమె కోరారు.

అఫందీఫారంలో చిరుత దాడిలో దూడ మృతి


వివరాలు సేకరిస్తున్న అటవీ అధికారులు

వర్ని, సెప్టెంబర్ 6: వర్ని మండలం అఫందీఫారం అటవీ ప్రాంతంలో చిరుత పులుల సంచారం కలకలం రేపుతోంది. శుక్రవారం తెల్లవారుజామున గ్రామానికి సమీపంలో గల హరిసింగ్ అనే రైతు పశువుల పాకలో ఓ చిరుత దూరి వారం రోజుల వయస్సు గల లేగ దూడపై దాడి చేసి చంపేసింది. సదరు రైతు పాక వద్దకు వెళ్లి చూడగా గేదె దూడ మృతి చెందడం, చిరుత అడుగులు కనిపించడంతో అటవీ సిబ్బందికి సమాచారం అందజేశారు. దీంతో వర్ని అటవీ రేంజ్ సెక్షన్ ఆఫీసర్ రాజు, బీట్ అధికారులు శివ కుమార్, వినోద్, సాబేర్, విఠల్‌లు సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిర్వహించారు. అటవీ ప్రాంతంలో చిరుత పులుల సంచారం పెరిగిందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ రేంజ్ సెక్షన్ ఆఫీసర్ కోరారు. స్థానికులు భయాందోళన చెందుతున్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ


వేల్పూర్‌లో మృతుని కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

వేల్పూర్, సెప్టెంబరు 6 : వేల్పూర్ మండల కేంద్రంలో తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధితులను శుక్రవారం ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కలిసి పరామర్శించారు. వేల్పూర్‌లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రవీన్ ఇటీవల మరణించారు, అలాగే రాజేష్ వారి తండ్రి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు, కోమన్‌పల్లి మాజీసర్పంచ్ నవీన్ చేతికి శస్త్రచికిత్స జరిగింది. దీంతో ఆయ బాధిత కుటుంబాల ఇళ్ళకు వెళ్ళి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట బీఆర్‌ఎస్ నాయకులు పిట్ల సత్యం, బబ్బురు ప్రతాప్‌రెడ్డి, నీరడి బాగ్య, రేగుల్ల రాములు, కార్యకర్తలుఉన్నారు.

భీమ్‌గల్ : పట్టణ కేంద్రానికి చెందిన తోట లింబన్న కుటుంబాన్ని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. లింబన్న ఇటీవల అనారోగ్యంతో సర్జరీ చేయించుకోగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి బాధితుడిని పరామర్శించారు. ఈయన వెంట మాజీ జడ్పీటీసీ రవి, మాజీ ఎంపీపీ మహేష్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నర్సయ్య ఉన్నారు.

మోర్తాడ్: మండలంలోని ఒడ్యాట్, దర్మోరా గ్రామాల్లో బాధిత కుటుంబాలను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరామర్శించారు. శుక్రవారం సాయంత్రం మండలంలోని ఒడ్యాట్‌లోని మాజీఉపసర్పంచ్ మహేష్ తల్లి మరణించడంతో వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. దర్మోరా గ్రామం లో మిట్టపల్లి రాజేందర్ ఇటీవల హార్ట్ సర్జరి కావడంతో ఆయ నను ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పరా మర్శించారు.

ప్రభుత్వ ఆస్పత్రి వద్ద పీవోడబ్ల్యూ ధర్నా



ధర్నా చేస్తున్న పీవోడబ్ల్యూ ప్రగతిశీల నాయకులు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 6 : మండల కేంద్రంలో 30పడకల ప్రభుత్వ ఆస్పత్రి వద్ద ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతిపత్రం వైద్యాధికారికి అందజేశారు. పీవోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యరాణి మాటాడుతూ... ఆస్పత్రిలో సీజనల్ వ్యాధులు వ్యాపించి ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్ని రకాల మందులు ఆస్పత్రిలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు ప్రైవేట్ ఆస్పత్రిల్లో వైద్యులు ప్రజల డబ్బులను దోపిడి చేస్తున్నారని కావున ప్రభుత్వ ఆస్పత్రిలో మందులు అందుబాటులో ఉంచలన్నారు. కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నాయకులు అమూల్య, లలిత, ఐఎఫ్ టీయూ నాయకులు మురళి, ఏఐకేపీఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సాయాగౌడ్, మోహన్, సాగర్, హేమంజలి, స్వాతి, సుచిత్ర, ఉన్నారు.

ఉప్లూర్‌లో వైద్యశిబిరం



ఉప్లూర్‌లో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న ఏఎన్ఎం అరుణ

కమ్మర్‌పల్లి, సెప్టెంబరు 6: సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ముం దస్తు చర్యల్లో భాగంగా కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామప్రజలకు మలేరియా, డెంగ్యు, జ్వరం, దగ్గు, జలుబు, తదితర వైద్యపరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ పరిసరాల పరిశుభ్రతపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం అరుణ, అంగన్‌వాడి టీచర్‌లు మారుపక పద్మ, ఆశవర్కర్‌లు రాధ, వినిల, శాంతి పాల్గొన్నారు.

పీసీసీ అధ్యక్షుడి నియామకంతో సంబరాలు


మహేశ్ కుమార్ గౌడ్‌ను సన్మానిస్తున్న డిచ్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 6: కాంగ్రెస్ అధిష్ఠానం టీ పీసీసీ అధ్యక్షుడిగా నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ బొమ్మమహేశ్ కుమార్ గౌడ్‌ని నియమించడంతో శుక్రవారం ఆయనను డిచ్‌పల్లి కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ తరలివెళ్లి మహేశ్‌గౌడ్‌ను ఘనంగా గజమాలతో సన్మానిం చారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్ మాట్లాడుతూ.. కాం గ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ నుంచి ఎదిగిన మహేశ్‌కుమార్‌గౌడ్ పీసీసీ అధ్యక్షపదవి అప్పగిం చడం అభినందనీయమన్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఒకరికొకరు స్వీట్లు పంచుకున్నారు.

ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. పీసీసీ అధ్యక్షునిగా మహేష్‌కుమార్‌గౌడ్ నియామకం కావడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు టపాకాయలు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి బా బా, ప్రచారకమిటీ సభ్యుడు కోల వెంక టేష్, పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్న పాల్గొన్నారు.

ముప్కాల్ : మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద శుక్రవారం ఆ పార్టీ లీడర్లు సంబరాలు జరుపుకుంటున్నారు. టపాకాయలు కాల్చి స్వీట్లు తినిపిం చుకుంటున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ టౌన్ ఇన్‌చార్జీ ముస్కు మోహ న్ కొమ్ముల శ్రీనివాస్; కిషన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్దం సాగర్‌రెడ్డి, డీసీసీ డెలిగేట్ ఉపా ధ్యక్షుడు చంద జైడి రవి, లోక సుబాష్, ప్రశాం త్‌రెడ్డి, అబ్రార్, ముయుర్, గంగారాం, ఆనంద్ పాల్గొన్నారు.

'భవన నిర్మాణ కార్మికులు శిక్షణను వినియోగించుకోవాలి'


కార్మికులతో న్యాక్ ఏడీ ప్రభాకర్

కోటగిరి, సెప్టెంబర్ 6: భవన నిర్మాణ కార్మికులు తమ పని తనాన్ని శిక్షణలో మరింత మెరుగుపర్చుకోవాలని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రషన్ (న్యాక్) నిజామాబాద్ ఏడీ ప్రభాకర్ సూచించారు. కోటగిరి మండల కేంద్రంలోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో న్యాక్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డు తప్పనిసరి కలిగిఉండాలన్నారు. తద్వారా అనేక ప్రయోజనాలు కార్మిక శాఖ ద్వారా పొందవచ్చని సూచించారు. లేబర్ కార్డుతో సహజ మరణం, ప్రమాదవశాత్తు మరణానికి ఆర్థిక సహాయం అందుతుందన్నారు. ఆరు రోజుల పాటు కొనసాగే ఈ శిక్షణను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు దుబాస్ రాములు, అంతయ్య, ప్రదీప్, మండల నాయకులు నల్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పల్సర్ బైకు చోరీ

డిచ్‌పల్లి, సెప్టెంబరు 6 : మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లిలో పల్సర్ బైకు గత రాత్రి చోరీ అయిందని బాధితుడు పోలీసులకు పిర్యాదు చేశాడు. బాధితుల పిర్యాదు మేరకు డిచ్‌పల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రామాలయంలో దొంగతనం

డిచ్‌పల్లి, సెప్టెంబరు 6 మండలంలోని ధర్మారం లోని రామాలయం తాళాలలు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. హుండీలోని నగదు ఎత్తుకెళ్లిన్నట్లు కాలనీ వాసులు తెలిపారు. గత రాత్రి వర్షం పడుతున్న సమయంలో చోరీ జరిగిందని కాలనీ వాసులు తెలిపారు.

విద్యార్థులకు యూనిఫామ్‌ల అందజేత


యూనిఫామ్‌లతో విద్యార్థులు

డిచ్‌పల్లి, సెప్టెంబరు 6 మండలంలోని కోరట్‌పల్లి తాండ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ యూనిపాంలు శుక్రవారం అందజేశారు. విద్యార్థుల శ్రేయస్సుకు శక్తి వంచన లేకుండా పని చేస్తామని తల్లిదండ్రులు పేర్కొన్నారు.

గోమాతకు అంత్యక్రియలు

బోధన్‌రూరల్, సెప్టెంబర్ 6 : బోధన్ మండలంలోని ఏరాజ్‌పల్లి గ్రామంలో హనుమాన్ మందిరానికి చెందిన గోమాత మృతిచెందడంతో గ్రామస్థులు శుక్రవారం గోమాతకు ప్రత్యేకపూజలు నిర్వహించి సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. గోమాతను పూజిస్తే సకలశుభాలు కలుగుతాయని ఆలయాలకు చెందిన గోమాత మృతిచెందితే సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించాలని ఏరాజ్‌పల్లి గ్రామపెద్దలు తెలిపారు. కార్యక్రమంలో ఏరాజ్‌పల్లి గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలు

బోధన్‌టౌన్, సెప్టెంబర్ 6: మద్యం తాగి వాహనాలను నడిపిన ఇద్దరిని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ కోర్టులో హాజరుపర్చారు. న్యాయమూర్తి శేషతల్ప సాయి మద్యం తాగి వాహనాలు నడిపించిన ఇద్దరు వ్యక్తులను రెండు రోజుల జైలుశిక్షతో పాటు 4500 రూపాయల జరిమానా విధించినట్లు పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడకుండా ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగిఉండాలన్నారు.

పంట పొలాల్లో పేరుకు పోయిన బురద


బురదమయంగా మారిన సోయాపంట

బోధన్ రూరల్, సెప్టెంబర్ 6 : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హంగర్గ గ్రామంలోని పంట పొలాలు నీట మునిగాయి. గురు, శుక్ర వారాల్లో వర్షం తగ్గడంతో వర్షం నీరు పంట పొలాల నుండి తగ్గిపోయింది. పంట పొలాల్లో బురద పేరుకుపోయింది. దీంతో సోయా వేసిన రైతులు తమ పంట పొలాల్లో వర్షపు నీరు పోయి బురదగా మారడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు స్పందించి ప్రభుత్వం తరపున తమను ఆదుకోవాలని కోరుతున్నారు.

బోధన్‌లో భారీ వర్షం


కురుస్తున్న వర్షం

బోధన్‌రూరల్, సెప్టెంబర్ 6: బోధన్‌లో శుక్రవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు గంటకు పైగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం కారణంగా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ఈదురు గాలులతో పలు చోట్ల విద్యుత్ స్తంభాలు వంగిపోగా చెట్లు విరిగిపడ్డాయి.

బంగారం చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు

ఏర్గట్ల, సెప్టెంబరు 6: మండల కేంద్రంలో రెండు రోజుల క్రితం మహిళ మెడలో నుంచి బంగారం చోరీకి పాల్పడ్డ వ్యక్తిని అదుపులోకి తీసుకుని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు భీమ్‌గల్ సీఐ నవీన్, ఏర్గట్ల ఎస్సై రాము తెలిపారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి ఆలయం వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో నేరస్థుడు మెండోర మండలం దుదిగాం గ్రామానికి చెందిన చవాన్ కిరణ్ సింగ్ అనుమానాస్పదంగా కనిపించి విచారణ చేయగా నేరం ఒప్పుకున్నాడని, అతని వద్ద నుంచి మూడుపుస్తెల గొలుసులు స్వాధీనం చేసుకున్నామని, నేరస్థుడిని రిమాండ్‌కు తరలించినట్లు భీమ్‌గల్ సీఐ నవీన్, ఎస్సై రాము తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోర్టుల పంపిణీ

బోధన్‌రూరల్, సెప్టెంబర్ 6: బోధన్ మున్సిపల్ పారిశుధ్య కార్మిక విభాగంలో విధులు నిర్వహిస్తున్న 200మంది కార్మికులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి ఆధ్వర్యంలో రెయిన్ కోర్టులను అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి చేతుల మీదుగా మున్సిపల్ కార్మికులకు రెయిన్ కోర్టులను అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ కార్మికులకు రెయిన్ కోర్టులు అందించడం లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆచన్‌పల్లి ప్రతినిధుల సహకారం అభినందనీయమని ఆమె కొనియాడారు. కార్మికులు వర్షాలను కూడా లెక్కచేకుండా తమ విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. రెయిన్ కోర్టులకు సహకరించిన లయన్స్ ప్రతినిధులు సత్యనారాయణ, రామకృష్ణలను లయన్స్‌ప్రతినిధులు చక్రవర్తి, తదితరులు అభినందించారు.


రెయిన్స్ కోర్టులతో కార్మికులు



అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో

సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

సదాశివనగర్, సెప్టెంబరు 6: గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జడ్పీ సీఈవో చందర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని కల్వరాల్ గ్రామంను పరిశీలించారు. గ్రామంలో మట్టి గణపతులు పంపిణీచేసి అంగన్‌వాడి సెంటర్, హెల్త్‌సబ్ సెంటర్‌లను పరిశీలించారు. ఫ్రైడే డ్రైడేకార్యక్రమంను పరిశీలించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్‌కుమార్, ఎంపీఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన ఆర్డీవో

రాజంపేట,సెప్టెంబరు 6: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆర్డీవో రంగనాథ్‌రావు పరిశీలించారు. ఇంటింటికి తిరుగుతూ సర్వేచేసి ఓటర్ నమోదుకి సంబంధించిన అంశాలను సమీక్షించారు. 18 సంవత్సరాలునిండిన వారిని ఓటరుగా నమోదుచేయాలని చనిపోయిన వారిని లిస్టులో నుండి తొలగించాలని అధికారులను ఆదేశించారు. నూతన ఓటుపై అవగాహన కల్పించారు. గుండారంలో నూతనంగా ఏర్పాటుచేసే పెట్రోల్ బంక్ స్థలాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్, గిర్ధావర్ నాజిమోద్దిన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బీర్కూర్‌లో అడ్డగోలుగా తైబజార్ వసూళ్లు

● ఆటో డ్రైవర్‌పై దాడి

బీర్కూర్, సెప్టెంబరు 6: బీర్కూర్ మండల కేంద్రంలో తైబజార్ కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తంలో పైకం వసూళ్లు చేస్తున్నారని చిరు వ్యాపారులు, వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అడిగినంత డబ్బు ఇవ్వలేదని తైబజార్ కాంట్రాక్టర్ దగ్గర పని చేస్తున్న వ్యక్తి తనపై దాడి చేసినట్లు శివ అనే ఆటో డ్రైవర్ ఆరోపించాడు. దాడి చేసిన వ్యక్తిపై బీర్కూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు శివ తెలిపాడు. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తికి ఆటో ఉంది. ఆటోలో బాన్సువాడ నుంచి బీర్కూర్‌కు పురుగుల మందులను తీసుకువచ్చాడు. మందుల డబ్బాలు దింపుతుండగా తైబజార్ కాంట్రాక్టర్ దగ్గర పని చేసే వ్యక్తి అక్కడికి వచ్చి 150 రూపాయలు ఇవ్వాలన్నాడు. ఆటోకు వంద రూపాయలే కదా ఎక్కువ ఎందుకు అడుగుతున్నావని శివ నిలదీశాడు. దీనిపై ఇద్దరి మధ్య గొడవ జరిగి ఘర్షణకు దారి తీసింది. కాంట్రాక్టర్ దగ్గర పని చేసే వ్యక్తి శివపై చేయి చేసుకున్నాడు. ఈ వ్యవహారం పోలీసుస్టేషన్ వరకు వెళ్లింది. నిబంధనలకు విరుద్ధంగా అధిక మొత్తంలో తైబజార్ వసూళ్లు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని చిరు వ్యాపారులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

వాహనాల తనిఖీ

నసురుల్లాబాద్, సెప్టెంబరు 6: నసురుల్లాబాద్ మండల కేంద్ర పరిధిలోని గండి ప్రాంతంలో శుక్రవారం నసురుల్లాబాద్ ఏఎస్‌ఐ అబీద్ బేగ్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీచేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఏఎస్‌ఐ అబీద్ బేగ్ మాట్లాడుతూ ధ్రువపత్రాలు లేని వాహనాల యజమానులకు ఆన్‌లైన్ ద్వారా పెను వేయడం జరిగిందన్నారు. వాహనదారులు రహదారిపై వెళ్లే సమయంలో ద్విచక్ర వాహనదారులు, హెల్మెట్ లైసెన్స్ వెహికల్స్ ధ్రువపత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని అలాగే కార్ డ్రైవింగ్ చేసే వారు సీట్ బెల్టు ధరించాలని వాహనదారులకు సూచించారు. ఈ తనిఖీలో ఏఎస్‌ఐ అబీబ్‌బేగ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రూ.938లు చెల్లిస్తే కొత్త మీటరు అందిస్తాం

కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 6: రూ.938లు చెల్లిస్తే విద్యుత్ మీటర్లు లేనివారికి విద్యుత్ మీటర్లు అందించి సర్వీస్ రెగ్యులర్ చేస్తామని జిల్లా విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమం జిల్లా అంతటా నిర్వహిస్తామన్నారు.అంతేకాకుండా రేషన్ కార్డు ఉన్నవారికి జీరోబిల్లు పథకం కింద అప్లై చేసుకోవచ్చునని అన్నారు.ఈరోజు కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని రామేశ్వర్‌పల్లి డబుల్ బెడ్ రూమ్‌లలో విద్యుత్ మీటర్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజనీర్ కళ్యాణ్ చక్రవర్తి,కామారెడ్డి రూరల్ ఏఈ శ్రీనివాస్,సబ్‌ఇంజనీర్ శ్రీనివాస్, లైన్మెన్ అనీల్,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

భిక్కనూరు, సెప్టెంబరు 6: కామారెడ్డి జిల్లాకేంద్రంలోని లక్ష్మీదేవి గార్డెన్స్‌లో రాజాబహదూర్ వెంకటరామారెడ్డి విద్యా పరిషత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టనున్న రెడ్డి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కమిటీ ప్రతినిధులు నాగర్తి చిన్నచంద్రారెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని అంతంపల్లి గ్రామంలో రెడ్డి సంఘం సభ్యులకు వారు ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రెడ్ల ఐక్యత, అభివృద్ధి, సంక్షేమం, హాస్టల్ భవన నిర్మాణ సముదాయాలపై ప్రత్యేకంగా చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున నెడ్డి సోదరులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ మధుమోహన్‌రెడ్డి, రెడ్డి సంఘం ప్రతినిధులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

కామారెడ్డి టౌన్, సెప్టెంబరు 6: కామారెడ్డి జిల్లా కేంద్రంలో వినాయక చవితి సందర్భంగా జిల్లా అటవీశాఖ కార్యాలయంలో డీఎఫ్‌వో నిఖిత బోగ, కౌన్సిలర్ గెరిగంటి స్వప్న లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రజలకు మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ రసాయనాలతో తయారు చేసిన వినాయకులను వాడొద్దని వాటితో పర్యావరణానికి ముప్పు ఏర్పడుతుందని తెలిపారు. మట్టితో తయారు చేసిన విగ్రహాలను వాడితే రీసైక్లింగ్ చేసే అవకాశంతో పాటు చెరువుల్లో వేసిన జీవాలకు ఎలాంటి హాని ఉండదని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మొక్కలను నాటి బాధ్యతగా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతీ ఒక్కరికి మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌ఆర్‌వో రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుల పంపిణీ

కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం కాకుండా కాలుష్యరహిత సమాజం కోసం అందరూ పాటుపడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

కామారెడ్డి పట్టణంలోని జేపీఎన్ రోడ్డులో ఉచిత మట్టి వినాయక ప్రతిమలను శనివారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి వినాయకులతో పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లదన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనె శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో..

కామారెడ్డి రూరల్: వినాయకచవితి పురస్కరించుకొని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కామారెడ్డి జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. అనంతరం జిల్లా ప్రజలకు, ఉద్యోగులకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యాక్రమంలో డీఎంహెచ్‌ఓ చంద్రశేఖర్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రాజేశ్వర్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, సాయిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు

ఎల్లారెడ్డి: భగలాముఖి దత్త పీఠం నిర్వాహకులు క్రాంతి పటేల్ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో భక్తులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతి పర్యావరణాన్ని కాపాడాలని మట్టి గణపతి పూజ ఎంతో శ్రేష్ఠం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భగలాముఖి పీఠం భక్తులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు కమిషనర్ శ్రీహరి రాజు ఆధ్వర్యంలో పట్టణ వాసులకు మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పద్మ, శ్రీకాంత్, రాము, నునుగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్



.. డీఎఫ్‌వో నిఖిత



ఎల్లారెడ్డిలో మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న క్రాంతి పటేల్

బాగిర్తిపల్లిలో వివాహిత హత్య

- వదినను చంపి పోలీసుస్టేషన్‌లో లొంగిపోయిన మరిది
- దాదాపు పది గంటలుగా శవాన్ని తీయనీయనని వైనం
- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్
- భారీగా పోలీసుల బందోబస్తు

భిక్కనూరు, సెప్టెంబరు 6: కుటుంబ కలహాలతో వదినను హత్యచేసి మరిది పోలీసుస్టేషన్‌లో లొంగిపోయిన సంఘటన శుక్రవారం ఉదయం భిక్కనూరు మండలంలోని బాగిర్తిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన రాములు, సురేష్ అన్నదమ్ములు. వీరి తండ్రి పోచయ్యకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఇద్దరు అన్నదమ్ములు కలిసి డబ్బులు పెట్టి ఆసుపత్రిలో చూపించాలని నిర్ణయించుకున్నారు. అందుకు సురేష్ అలియాస్ యాకుబ్ వ్యవసాయ భూమిని విక్రయించి అందులో నుంచి తండ్రికి వైద్యం చేయిద్దామని తన అన్నకు పలుమార్లు సూచించగా వదిన మంద లావణ్య అలియాస్ యేసుమణి(49) వ్యసాయ భూమిని ఎందుకు అమ్మడం తలా కొన్ని డబ్బులు అప్పోసప్పో చేసి చూపిద్దామని మరిదికి తెలిపింది. దీంతో రెండు కుటుంబాల మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. దీంతో భూమిని విక్రయించకుండా అడ్డు తలుగుతుందని వదినపై కక్ష పెంచుకున్న మరిది సురేష్ ఉదయం ఆరున్నర గంటల ప్రాంతంలో ఇంటి ముందు వంటపాత్రలను శుభ్రం చేస్తుండగా ఒక్కసారిగా పదునైనా ఆయుధంలో లావణ్యపై దాడి చేశాడు. దీంతో ఏమి చేయలేని స్థితిలో భయాందోళనకు గురైనా లావణ్య అరుస్తూ పారిపోయే ప్రయత్నం చేసింది. అయినా వదలకుండా పలుమార్లు ఆయుధంతో దాడిచేసి హత్య చేశాడు. అనంతరం బైక్‌పై భిక్కనూరు పోలీసుస్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. కాగా ఆమెను సురేష్ దాడి చేస్తున్న సమయంలో మృతురాలి అరుపులు విన్న భర్త రాములు, అతడి కుమారుడు జశ్వంత్, చుట్టూ ఇళ్ల వారు అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిని సైతం ఆయుధంతో సురేష్ బెదిరించాడు. అమ్మను చంపొద్దు బాబాయ్ అని జశ్వంత్ ఎంత మొత్తుకున్నా అమ్మను అందరు చూస్తుండగానే చంపేశాడని బోరున విలించాడు. సమాచారం అందుకున్న భిక్కనూరు సీఐ సంపత్‌కుమార్, ఎస్సై సాయికుమార్ సిబ్బందితో గ్రామానికి చేరుకుని సంఘటన స్థలాన్ని పరిశీలించారు. గ్రామస్థులు, మృతురాలి బంధువులు పెద్దసంఖ్యలో చేరుకుని హంతకుడి కుటుంబ సభ్యులపై దాడి చేసే ప్రయత్నం చేయగా వారిని పోలీసులు ఇంట్లో ఉంచి వారిపై దాడి జరగకుండా చర్యలు తీసుకున్నారు.

10 గంటల పాటు శవాన్ని తీయనియని గ్రామస్థులు

మృతురాలి కుటుంబానికి న్యాయం చేసేంత వరకు శవాన్ని తీయనిచ్చేది లేదని దాదాపు 10 గంటల పాటు శవాన్ని తీయనియకుండా కుటుంబ సభ్యులు, బంధులు, గ్రామస్థులు భీష్మించుకుకూర్చున్నారు. దీంతో సీఐ సంపత్ కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్‌రావుకు సమాచారం ఇవ్వడంతో డీఎస్పీ వెంటనే అక్కడికి చేరుకుని మృతురాలి కుటుంబసభ్యులను, బంధువులను, గ్రామస్థులను సముదాయించే ప్రయత్నం చేసినా వారు వినలేదు. దీంతో భిక్కనూరు సీఐ, కామారెడ్డి రూరల్ సీఐ రామన్ ఆధ్వర్యంలో భిక్కనూరు, దోమకొండ, రాజంపేట, మాచారెడ్డి, రామారెడ్డి, రాజంపేట ఎస్సైలు సాయికుమార్, ఆంజనేయులు, అనిల్, నరేష్, పుష్పరాజ్, సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబసస్తు నిర్వహించారు. మరోమారు డీఎస్పీ వారిని సముదాయించి బాధిత కుటుంబానికి అన్నివిధాలుగా న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు. దీంతో మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించారు.



గ్రామస్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ, మృతురాలు లావణ్య (ఇన్‌సెట్‌లో)

భయాందోళనకు గురైనా గ్రామస్థులు

తెల్లవారుజామున హత్య జరిగిన విషయం గ్రామంలో వ్యాపించడంతో ఒక్కసారిగా గ్రామస్థులు భయాందోళనకు గురయ్యారు. అందరితో కలిసిమెలిసి ఉండే లావణ్య మృతి చెందిందని తెలియగానే గ్రామస్థులు సంఘటన స్థలానికి చేరుకుని లావణ్య మృతదేహం చూసి బోరున విలపించారు. హంతకుడికి ఉరి శిక్ష విధించాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.

గురుకుల కళాశాల విద్యార్థుల మధ్య ఘర్షణ

- ముగ్గురు విద్యార్థులకు గాయాలు
- విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు
- ఆర్డీవో మన్నె ప్రభాకర్

ఎల్లారెడ్డి, సెప్టెంబరు 6 : విద్యార్థుల మధ్య పరస్పర విభేదాల వల్ల తీవ్ర ఘర్షణ చెలరేగి ముగ్గురికి గాయాలైన సంఘటన కామారెడ్డి జిల్లాలో చోటు చేసుకుంది. కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థుల మధ్య కొంత కాలంగా విభేదాలు ఉన్నాయి. కాగా గురువారం రాత్రి విభేదాల కారణంగా విద్యార్థులు రెండు గ్రూపులుగా విడిపోయి కర్రలు, చేతులతో పరస్పర దాడులకు దిగారు. గొడవలో ముగ్గురు విద్యార్థులకు గాయాలై ఆసుపత్రి పాలయ్యారు. కాగా ఎల్లారెడ్డి గురుకుల పాఠశాలలో గతంలో కూడా ఫోన్ విషయంలో వివాదం ఏర్పడి గొడవకు దారి తీసింది. అంతేకాకుండా గతంలో విద్యార్థులను ఉపాధ్యాయులు చితకబాదిన సంఘటనలు కూడా ఉన్నాయి. వివాదాలకు నిలయంగా ఉన్నతాధికారులు పాఠశాలను పట్టించుకోకపోవడంతో విద్యార్థులు ఈ విధంగా రెచ్చిపోయి దాడులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. విద్యార్థుల ఘర్షణపై ఎల్లారెడ్డి ఆర్డీవో మన్నె ప్రభాకర్, తహసీల్దార్, సీఐ రవీందర్ నాయక్ పాఠశాలలో ఘర్షణలో గాయాలైన విద్యార్థులతో శుక్రవారం మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ విద్యార్థుల ఘర్షణకు గల కారణాలను తెలుసుకున్నారు. ఈ సమయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపాధ్యాయులపై దర్యాప్తు జరిపి నివేదికను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్‌కు అందజేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ మోడల్ అధికారి ఫ్లోరెన్స్ రాణి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



గాయాలను చూపిస్తున్న విద్యార్థులు

వివాహిత ఉరేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతి

● అత్తింటి వారే హత్య చేశారంటూ మృతురాలి బంధువుల ఆరోపణ
● సంగోజీపేట్ తండాలో భర్త ఇంటిపై బంధువుల దాడికి యత్నం
● భారీగా పోలీసుల బందోబస్తు

బాన్సువాడ, సెప్టెంబరు 6: బాన్సువాడ మండలం సంగోజీపేట్ తండాలో విషాద ఘటన చోటు చేసుకుంది. శిరీష అనే వివాహిత ఉరి వేసుకుని అనుమానాస్పదంగా మృతి చెందింది. ఎల్లారెడ్డి మండలం పడిమల తండాకు చెందిన శిరీషతో బాన్సువాడ మండలం సంగోజీపేట్ తండాకు చెందిన సురేష్‌తో ఆరు నెలల క్రితమే వివాహం జరిగింది. భర్త సురేష్ కుటుంబ సభ్యులే హత్య చేసి ఉరి వేసుకుందని చిత్రీకరిస్తున్నారని శిరీష బంధువులు ఆరోపిస్తూ సురేష్ కుటుంబంపై దాడికి యత్నం చేశారు. తండాలో ఉద్రిక్తత వాతావరణం చోటు చేసుకుంది. తండావాసులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పట్టణ సీఐ కృష్ణ, రూరల్ సీఐ సత్యనారాయణగౌడ్‌లు సంఘటన స్థలానికి చేరుకుని భారీ బందోబస్తు నిర్వహించారు. వరకట్నం కోసం అత్తవారు తరచుగా వేధించే వారని శిరీషా కుటుంబ సభ్యులు ఆరోపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్టు

రామారెడ్డి, సెప్టెంబరు 6: రామారెడ్డి మండల కేంద్రంలో బంగారం, వెండి వస్తువులను దొంగిలించిన నిందితుడి అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్‌ఐ నరేష్ తెలిపారు. గత నెల 31న మండల కేంద్రానికి చెందిన నర్సింలు అనే వ్యక్తి తన కుటుంబసభ్యులతో కలిసి రాజంపేట మండల కేంద్రానికి వెళ్లాడు. ఇంటికి తాళం ఉండడంతో కన్నాపూర్ తండాకు చెందిన మహిపాల్ అనే యువకుడు ఇంట్లో చోరీకి పాల్పడి బంగారు, వెండి చైన్లను ఎత్తికెళ్లాడు. నర్సింలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసి విచారణ ప్రారంభించగా మహిపాల్ చోరీకి పాల్పడినట్లు నిర్ధారణ అవడంతో అతడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ లచ్చిరాం, హెడ్‌కానిస్టేబుల్ దేవగౌడ్, కానిస్టేబుల్ సాయిలు, పవన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కవిసింగ్ కు ఘనస్వాగతం

కామారెడ్డిరూరల్, సెప్టెంబరు 6: భారతదేశం హిందూరాష్ట్రం కావాలనే సంకల్పంతో కవిసింగ్ హరిద్వార్ నుండి రామేశ్వరం వరకు గంగాజలంతో యాత్రగా బయలుదేరీ ఈరోజు కామారెడ్డి చేరుకున్నా సందర్భంగా వారికి హిందూ సంఘాలు ఘనస్వాగతం పలికారు.మున్సిపల్ దగ్గర హిందూ వాహిని. ధ్వజ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సమాజం ఏకతాటిపై ఉండాలని,మన సంస్కృతి సంప్రదాయాలను రక్షించాన్నారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు సాయికిరణ్,నగర అధ్యక్షుడు మదన్ ,బజరంగ్‌దల్ జిల్లా అధ్యక్షులు అశోక్‌రాజు,కృష్ణ తదనితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై గుంతల పూడ్చివేత

భిక్కనూరు, సెప్టెంబరు 06: జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు భిక్కనూరు మండలంలోని బస్వాపూర్ నుండి కామారెడ్డి వరకు గల 44వ జాతీయరహదారిపై ఇటీవల కురిసిన వర్షానికి పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడ్డాయి. గత సోమవారం భిక్కనూరు మండలంలో కలెక్టర్ పర్యటించిన సమయంలో జాతీయరహదారిపై గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు గమనించారు. ఈ మేరకు వెంటనే ఎన్‌హెచ్‌ఏఐ పీడీ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించడంతో ఎన్‌హెచ్‌ఏఐ సిబ్బంది మండలంలోని 44వ జదాయరహదారిపై గుంతలను పూడ్చుతున్నారు.



భిక్కనూరులో జాతీయ రహదారిపై గుంతలను పూడ్చుతున్న దృశ్యం

అంగన్‌వాడీ సెంటర్లకు చిన్నారులు ఎందుకు రావడం లేదు

● అంగన్‌వాడీ టీచర్లపై మండల ప్రత్యేక అధికారి మండిపాటు

నసురుల్లాబాద్, సెప్టెంబరు 6: గ్రామంలోని అంగన్‌వాడీ టీచర్లు సమయ పాలన పాటించాల్సిన అంగన్‌వాడీ సెంటర్లలో విద్యార్థుల పట్ల అంగన్‌వాడీ టీచర్లు అశ్రద్ధ వహిస్తే కఠిన చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి దయానంద్ అన్నారు. శుక్రవారం నసురుల్లాబాద్ మండలంలోని మిర్జాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేశారు. కొంత మంది అంగన్‌వాడీ టీచర్లు సమయ పాలన పాటించడం లేదని గ్రామస్తులు మండల ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకువచ్చారు. అంగన్‌వాడీ సెంటర్‌లో విద్యార్థులు లేకపోవడంతో విద్యార్థులు సెంటర్‌కు ఎందుకు రాలేదని అంగన్‌వాడీ టీచర్‌కు అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెంటర్‌లోని రిజిష్టర్లను పరిశీలించారు. విద్యార్థులు, గర్భిణులు, బాలింతలు సెంటర్‌కు తప్పకుండా వచ్చేలా చూడాలని అంగన్‌వాడీ టీచర్స్‌ను ఆదేశించారు. అదే విధంగా గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేయాలన్నారు. అనంతరం ఫ్రైడే డేలో భాగంగా గ్రామంలోని మురికి కాలువలు, వీధులను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని పంచాయితీ సెక్రటరీ రవికి ఆదేశించారు.



మిర్జాపూర్‌లో అంగన్‌వాడీ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న మండల ప్రత్యేక అధికారి దయానంద్